## కార్పొరేషన్ అభివృద్ధికి అడ్డుపడొద్దు: కమిషనర్

బడంగ్ పేట్, ఏప్రిల్ 17: బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు తామే చేయిస్తున్నామని కొంత మంది నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నట్టు తెలిసిందని కమిషనర్ సరస్వతి తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఎవరికి రూపాయి ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. కాలనీ అసోసియేషన్ వారికి గాని, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులకు గాని ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని కాలనీవాసులకు ఆమె సూచించారు. డబ్బులు వసూలు చేస్తున్నట్లు వివిధ కాలనీల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినట్లు అయితే మున్సిపల్ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. కాలనీలలో కొంతమంది ఇలాంటి దందాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజల అవసరాల కోసం మున్సిపల్ నుంచి వేస్తున్న రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కొంతమంది అడ్డుపడుతున్నట్లు తెలుస్తోందన్నారు. ఇలాంటి పద్ధతులు మంచివి కావన్నారు. అభివృద్ధి కావాలని కోరుకోవాలి తప్ప, ప్రజల నుంచి కానీ, కాంట్రాక్టర్లను బెదిరించి కానీ డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు.

## చిన్నపిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలి




గూడూరులో మాట్లాడుతున్న శాంతి శ్రీ

కందుకూరు, ఏప్రిల్ 17: చిన్నపిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని మహేశ్వరం ప్రాజెక్ట్ ఐసీడీ అధికారి శాంతి శ్రీ తెలిపారు. అమెజాన్ నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన విద్యతోపాటు ఆహార అందిస్తున్నట్లు పేర్కొన్నారు .ప్రైవేట్ పాఠశాల పై ఉన్న మక్కువను తొలగించుకోవాలని కోరారు. చిన్నపిల్లలకు పౌష్టికాహారంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు . పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలని సూచించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని పేర్కొన్నారు పోషక విలువలు గల ఆహారాన్ని గర్భిణీలు, తల్లులు తీసుకోవాలని వివరించారు . అనంతరం పోషక పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు . కార్యక్రమంలో అమెజాన్ మేనేజర్ అవినాష్ చైతన్య, ఐది యాస్ జెసి, మాజీ సర్పంచ్ శ్రీలత శ్రీహరి, అంగన్‌వాడీ సూపర్వైజర్లు ఇందిర, సబిత, టీచర్స్ నిర్మల, రాధిక , విజయ , కల్పన, ప్రసన్న, కవిత, గర్భిణులు, తల్లులు , విద్యార్థులు పాల్గొన్నారు.

### నిలిచిన ట్రంక్ లైన్ పనులను

# పునరుద్ధరిస్తాం

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



స్వాతి రెసిడెన్సీ వద్ద ట్రంక్ లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

మన్సురాబాద్, ఏప్రిల్ 17: సంవత్సరంనర క్రితం అర్ధాంతరంగా నిలిచిపోయిన డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను పునరుద్ధరింప చేస్తున్నామని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధి స్వాతి రెసిడెన్సి వద్ద ఆగిపోయిన యూజీడీ పనులు ప్రారంభం కానున్న తరుణంలో సదరూ ప్రాంతాన్ని ఆయా కాలనీవాసులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిలిచిపోయిన ట్రంక్ లైన్ పనులు పూర్తయితే బాలాజీ నగర్ ఫేస్ టు, లక్ష్మీ భవాని కాలనీ, టీ నగర్, కేవీఎన్ రెడ్డి కాలనీ, శ్రీరాం నగర్ కాలనీ, అంజలి రెసిడెన్సి, స్వాతి రెసిడెన్సి, లక్ష్మీ ప్రసన్న కాలనీ, ఆదర్శనగర్, పవనగిరి, ఎల్లారెడ్డి ఫేస్ టు కాలనీల ప్రజల మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ట్రంకు లైను ప్రైవేటు వ్యక్తుల భూముల నుంచి వెళ్లాల్సి ఉండడంతో అర్ధాంతరంగా పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రైవేటు భూమికి చెందిన వ్యక్తులతో పలు దఫాలుగా చర్చించడంతో వారు తమ భూమి నుంచి ట్రంకులైను వెళ్లేందుకు అనుమతిచ్చారన్నారు. ట్రంక్ లైన్ నిర్మాణ సమయంలో ఎత్తు పల్లాలను చూసుకుంటూ భవిష్యత్తులో ఎలాంటి మురుగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్, చంద్రా రెడ్డి, నర్సింగ్ గౌడ్, అనిల్ కుమార్, నాగార్జున రెడ్డి, జలమండలి అధికారులు రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా: ఎమ్మెల్యే



పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, తదితరులు

మన్సురాబాద్, ఏప్రిల్ 17: ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యా బోధన లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్లో నిర్వహించిన నాగోల్ జిల్లా పరిషత్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి సహకారం ఉంటుందన్నారు. స్కూల్ అభివృద్ధి లో భాగంగా గతంలో అదనపు తరగతి గదులను నిర్మించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, తహసీల్దార్ రామారావు, కాలేజ్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ ఆజాద్, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కన్నా గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, జిలకపల్లి శ్రీనివాసరెడ్డి, అనంతుల శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్, విమల, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలో అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన ఢిల్లీ బృందం



అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీస్తున్న ఢిల్లీ బృందం

బడంగ్‌పేట్, ఏప్రిల్ 17: మహేశ్వరం మండలం పరిధిలోని తుక్కుగూడ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ఢిల్లీ కేంద్ర బృందం ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్ర ప్రభుత్వ డాక్టర్ ప్రీతం, శిశు సంక్షేమ శాఖ అధికారి యశ్వంత్, ఢిల్లీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ మహేశ్వరం మండలంలో ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి వ్యక్తిగత వివరాలను తీసుకున్నారు. అంగన్‌వాడీలో అందుతున్న ఫుడ్ గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో పాటలు పాడించుకున్నారు. పిల్లలకి ఇచ్చిన డ్రస్సులు, పుస్తకాలను పరిశీలించారు. మేథో వికాసం గురించి అడిగారు. పిల్లలతో కథలు చెప్పించుకున్నారు. సీడీపీఓ శాంతి, శ్వేత, షబానా అంగన్‌వాడీలో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. పిల్లలకు అందిస్తున్న పోషకాల గురించి బృందానికి తెలియజేశారు. ఫ్రీ స్కూల్ కిడ్స్ గురించి తెలిపారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్



సీసీ రోడ్డును పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్

ఎల్బీనగర్, ఏప్రిల్ 17:ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ పాటిల్ హయత్ నగర్ సర్కిల్ పరిధిలో వివిధ వార్డులలో పర్యటించి ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. నాగోల్ డివిజన్లో హనుమాన్ నగర్ వద్ద సీసీ రోడ్, మన్సూరాబాద్ డివిజన్లో వివేకానంద నగర్ కాలనీ వద్ద సీసీ రోడ్ , హయత్ నగర్ డివిజన్లో వరదయ్య నగర్, సిటీ మోడల్ స్కూల్ వద్ద సీసీ రోడ్డు, మహా గాయత్రి నగర్ కాలనీ వద్ద సీసీ రోడ్ లను పరిశీలించి, జరుగుతున్న పనులు నాణ్యత లోపాలు లేకుండా నిర్వహించాలని, మంజూరైన పనులకు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య, బి. కనకయ్య, పి. దామోదర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యం. నీలిమ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీ దీపక్, స్వప్న, హేము నాయక్, రాజ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్లు, పి. మేధా, హార్టికల్చర్ మేనేజర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### పనులను అధికారులు పర్యవేక్షించాలి

మన్సూరాబాద్, ఏప్రిల్ 17: కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్‌పాటిల్ సూచించారు. నాగోల్ డివిజన్ పరిధి హనుమాన్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ పరిధి వివేకానందనగర్ కాలనీలలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, కాలనీలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. వేసవికాలంలో కాలనీలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, అధికారులు కనకయ్య, దామోదర్ రావు, ఎం. నీలిమ. లక్ష్మీ దీపక్, స్వప్న, హేమ నాయక్, రాజ్ కుమార్, మేధ తదితరులు పాల్గొన్నారు.

### కలుషిత నీటి సరఫరాను

## అరికట్టిన అధికారులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 17, (నమస్తే తెలంగాణ): జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం–4 రెడ్ హిల్స్ పరిధిలోని పుట్లిబౌలి లో కలుషిత నీటి సరఫరాను గురువారం అధికారులు అరికట్టారు. పొల్యూషన్ ఐడెంటిఫికేషన్ మెషిన్ సాయంతో లీకేజీని గుర్తించి మరమ్మతులు చేసి కలుషిత నీరు సరఫరా రాకుండా చేశారు. పుట్లిబౌలి చౌరస్తా వద్ద నాలాలోంచి నిర్మించిన 350 ఎంఎం డయా సీఐ ట్రంక్ మెయిన్ పైప్ శిథిలమైంది. దీనివల్ల ఆ ప్రాంతంలో కలుషిత నీరు సరఫరా అవుతోందని ప్రజలనుంచి ఫిర్యాదులు అందాయి. లీకేజీ స్థలం గుర్తించడం అధికారులకు కష్టమైంది. పొల్యూషన్ ఐడెంటిఫికేషన్ మెషిన్ సాయంతో ట్రంక్ మెయిన్‌లోకి పంపిన కెమెరా సహాయంతో దెబ్బతిన్న ప్రాంతాన్ని గుర్తించి పరిష్కరించారు.

## మానవత్వం చాటుకున్న సీఐ వెంకటేశ్వర్లు



ప్రమాదంలో గాయపడిన వారికి ఆర్థిక సాయం అందజేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

బడంగ్‌పేట్, ఏప్రిల్ 17 : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో పని చేస్తే సమాజంలో సమూలమైన మార్పులు వస్తాయని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మహేశ్వరం మండలం మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన బైరమోని శేఖర్, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 13న శంషాబాద్ మండలం గొల్లపల్లి దగ్గర జరిగిన ప్రమాదంలో భార్యాభర్తల ఇద్దరికి కాళ్లు విరిగాయి. వారు ప్రస్తుతం పని చేయలేని పరిస్థితులలో ఉన్నారు. కుటుంబం గడవడానికి చాలా ఇబ్బందికరంగా మారింది. వారి ముగ్గురు కుమార్లలో మొదటి కుమారుడు శివ(10) మహేశ్వరం లో షాపులు తిరుగుతూ, పని కల్పించమని అడుగుతున్నాడని షాపు యజమానులు మహేశ్వరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు చెప్తే పని ఇస్తామని షాప్ యజమానులు అనడంతో ఇద్దరు పిల్లలు మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లను కలిశారు. వెంటనే సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మధుసూదన్ తో కలిసి వారి ఇంటికి వెళ్లి, వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వారికి బియ్యం, పప్పులు, సరుకులను అందజేశారు. పిల్లలను పనికి పంపించొద్దు అని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వవలసిన అవసరం ఉందన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సభ్యులు

మన్సూరాబాద్, ఏప్రిల్ 17: ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం డివిజన్ పరిధి వివేకానంద నగర్ కాలనీలోని స్పందన బాలాజీ పరమేశ్వర్ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. నూతన కార్యవర్గం చేత తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్థపు మురళి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పున్న గణేష్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం లక్ష్మీనారాయణ, కోశాధికారిగా గుర్రం విశ్వేశ్వర్, గౌరవ అధ్యక్షులుగా రాపోలు సుధాకర్, వేముల రాము నేత, ఉపాధ్యక్షులుగా గుర్రం శ్రావణ్, జిల్లా సూర్యకాంత్, పడాల రవీందర్, సీత వెంకటేష్, జిల్లా జగన్నాథం, కార్యదర్శులుగా చెరిపల్లి ప్రభాకర్, పొట్ట బత్తిని నగేష్, కుంట్ల ఆంజనేయులు, తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ, కులవృత్తులు కనుమరుగవుతున్న తరుణంలో జీవనోపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పద్మశాలీలను సంఘం ఆదుకుంటుందన్నారు.

## జిల్లా కోర్టులో కొలువైన నూతన కార్యవర్గం



బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఏప్రిల్ 17(నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా కోర్టుల ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యస్.ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కె.గాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కార్తీక్ బాసెట్టి, సహాయ కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రెడ్డి, కోశాధికారిగా కర్ణం ప్రశాంత్, లైబ్రరీ కార్యదర్శిగా వెంకటయ్య, మహిళా ప్రతినిధిగా పి.అనసూయ, కార్యవర్గ సభ్యుడిగా జ్యోతి, భాగ్య, సునీత, రాజశేఖర్, చంద్రశేఖర్, సుఖేందర్‌రెడ్డి, మల్లేష్, పూర్వ కమిటీ అధ్యక్షుడు వై.కొండల్‌రెడ్డి నుండి బాధ్యతలు చేపట్టారు. న్యాయవాదుల సంక్షేమం,హక్కులను కాపాడుతూ పనిచేస్తానని అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పి.రాంరెడ్డి,రేసు మహేందర్ రెడ్డి, ధన్వాడ మధుసూదన్‌రావు, టి.బాస్కర్‌రెడ్డి, జిల్లా రమణారావు, పాయల్ల చంద్రశేఖర్, అమర్‌నాథ్, పల్లవి, శ్రీలతతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

**ఉప్పల్, ఏప్రిల్ 17 :** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గురువారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను తన కార్యాలయంలో గురువారం కలిశారు. డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

### ఓయూ నుంచి లాలాపేట్‌కు రాకపోకలు

సిటీబ్యూరో, ఏప్రిల్17 (నమస్తే తెలంగాణ): గతంలో మూసేసిన తార్నాక జంక్షన్ ను నేటి నుంచి మే 2 వరకు పదిహేను రోజుల పాటు రాకపోకలకోసం తిరిగి ప్రారంభిస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ జోయల్ డెవిస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ వైపు నుంచి లాలాపేట్ వైపు తిరిగి లాలాపేట్ నుంచి ఉస్మానియా యూనివర్సిటీ వైపు వాహనాలు ప్రయాణించడానికి అనుమతించబడతాయన్నారు.

**ఈ మార్గాల్లో వెళ్లొచ్చు..**

ఓయూ నుంచి వచ్చే వాహనాలు లాలాపేట్ వైపునకు నేరుగా వెళ్లవచ్చు. హబ్సిగూడ వైపు కుడివైపు మలుపు తీసుకోవచ్చు. లాలాపేట్ నుంచి వచ్చేవి ఉస్మానియా యూనివర్సిటీ వైపునకు నేరుగా వెళ్లవచ్చు. మెట్టుగూడ వైపు కుడివైపు మలుపు తీసుకోవచ్చు.

**ట్రాఫిక్ అనుమతించనిది..**

మెట్టుగూడ నుంచి వచ్చే వాహనాలు ఉస్మానియా యూనివర్సిటీ వైపునకు కుడివైపు మలుపు తీసుకోవడానికి అనుమతించబడవు. బదులుగా, వాహనాలు నేరుగా హుడా కాంప్లెక్స్, తార్నాక వైపు వెళ్లి అక్కడ 'యూ' టర్న్ తీసుకొని తార్నాక వద్ద ఎడమవైపు మలుపు తీసుకొని ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లాలి. హబ్సిగూడ నుంచి వచ్చే వాహనాలు లాలాపేట్ వైపు కుడివైపు మలుపు తీసుకోవడానికి అనుమతించబడవు. వాటి బదులు, నేరుగా ఇక్రిశాట్ వైపుగా వెళ్లి అక్కడ 'యూ' టర్న్ తీసుకొని తార్నాక జంక్షన్ వద్ద ఎడమవైపు మలుపు తీసుకొని లాలాపేట్ వైపు వెళ్లాలి.

## యశోద ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాలపై అవగాహన



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జి అధికారి అంజిరెడ్డి, తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 17 : వేసవికాలంలో అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలక్ పేట అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జి అధికారి అంజిరెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం మలక్ పేట అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో మలక్ పేట యశోద దవాఖానలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రమాదాలను, ఆస్తిని, ప్రాణాలను చాలా మేరకు నివారించుకోవచ్చునన్నారు. ప్రమాదాల సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలపై దవాఖాన సిబ్బందికి తెలియజేశారు. ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే 101 ఫోన్ చేసి సమాచారం, ప్రమాద చిరునామా వంటి విషయాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో నష్టాలు తీవ్రత తగ్గించుకోవచ్చునన్నారు. మాక్ డ్రిల్, ఫైరింగ్, గాయపడిన వారిని తరలింపుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### 'అంధ బాలికల సమస్యలు పరిష్కరిస్తా'

సైదాబాద్, ఏప్రిల్ 17: మలక్ పేట బీ బ్లాక్ లోని ప్రభుత్వ అంధ బాలికల పాఠశాలను గురువారం సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో, వసతి గృహంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలికలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అయేషా, సైదాబాద్ మండల ఉప విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### గోదాంలో అగ్ని ప్రమాదం

**మల్కాజిగిరి, ఏప్రిల్ 17:** గోదాంలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథ నం ప్రకారం.. మచ్చ బొల్లారం సాయినగర్‌లోని గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించింది. శుభకార్యాలకు సంబంధించిన అలంకరణ సామగ్రి ఉన్న గోదాంలో అగ్నిప్రమాదం జరగడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం సంభవించి ఉంటుందని అగ్నిమాపక అధికారులు భావిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. దాదాపు రూ. 6 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో అందులో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. భారీగా మంటలు ఎగిసి పడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

## 21 నుంచి ఎంబీఏ ఇంటర్నల్ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ ఇంటర్నల్ పరీక్షలు 21వ తేదీ నిర్వహించాలని బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ ప్రొఫెసర్ జహంగీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ నాలుగో సెమిస్టర్ రెండవ ఇంటర్నల్ పరీక్షలను 26వ తేదీలోగా, రోజుకు రెండుకు మించకుండా నిర్వహించాలని కళాశాలల నిర్వహకులకు సూచించారు. ఇంటర్నల్ పరీక్షలకు నూతన విధానాన్ని రూపొందించినట్లు చెప్పారు. కళాశాలల యాజమాన్యాలకు ఏవైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని సూచించారు.

### హోటల్ మేనేజ్మెంట్ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్మెంట్ కోర్సుల (బీహెచ్‌ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్, మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షా ఫీజును ఈనెల 28వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.

ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

## దాడి చేసినందుకే హత్యకు కుట్ర

**దంపతులతో పాటు నలుగురు దుండగులు రిమాండ్**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 17:** తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వకపోగా తమపై దాడి చేశారనే పగ పెంచుకుని హత్యకు కుట్ర పన్నిన సోదరి బావతో పాటు మరో నలుగురిని రిమాండ్‌కు తరలించిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఇన్ స్పెక్టర్ పి.పరశురాం కథనం ప్రకారం... అంకుషాపూర్‌కు చెందిన బోనాల పెంటయ్య కుమారులైన బోనాల రాజశేఖర్, బోనాల ఈశ్వర్‌లకు అయన కుమార్తె లావణ్య అల్లు డు మేడ్చల్ శ్రీనివాస్‌ల మధ్య ఆస్తితగదాలు కొంతకాలంగా నడుస్తున్నాయి. తండ్రి ఆస్తి లో వాటా ఇచ్చేందుకు అంగీకరించకపోగా దాడికి పాల్పడ్డారని కూతురు, అల్లుడు హత్యకు కుట్రపన్నారు. టోలిచౌకికి చెందిన ఎండీ ఇర్ఫాన్, షేక్ సాహిల్ బాబా, ఎండీ సల్మాన్‌తో పాటు మరో బాలుడుకి సుపారీ ఇచ్చి బుధవారం అంకుషాపూర్ కు పంపించగా అనుమానించిన స్థానికులు పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. వీరి ని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా గచ్చిబౌలి మసీద్ బండకు చెందిన మేడ్చల్ శ్రీనివాస్ తమను బోనాల ఈశ్వర్ పై దాడి చేయాలనీ పంపించినట్లు తెలిపారు. వారి ఇంటి లోకేషన్ షేర్ చేసి అతని ఫొటో పంపాడని తెలిపారు. శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్న విచారించగా బోనాల రాజశేఖర్, ఈశ్వర్ స్వయాన తన భార్య లావణ్య సోదరులను వీరికి గతం నుం చి ఆస్తి తగదాలు ఉన్నాయి. ఇంతకుముందు తన బావమరుదులు ఈశ్వర్, రాజశేఖర్‌లు తమపై దాడి చేశారని, వారిపై పగతీర్చుకోవడానికే నలుగురు దుండగులతో దాడిచేయించాల నుకున్నానని శ్రీనివాస్ తెలిపారు. బావమరుదులు హత్యకు కుట్ర పన్ని దుండగులను పంపిన శ్రీనివాస్ అతని భార్య లావ ణ్య, ఇర్ఫాన్, సల్మాన్,సాహిల్‌ను గురువారం రిమాండ్ కు తరలించగా బాలున్ని జువైనల్ హోంకు తరలించి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**PUBLIC NOTICE**

My client M/s. Haritha Infra Rep. by its Managing Partner G. Dhanaraj, S/o. Late Jangamaiah R./o. 2-111, Injapur Village, Abdullapurmet Mandal, R.R. District, purchased plot Bearing No.144 of an extent of 204sq.yards in Sy.No.72 part situated in Munuganoor Village, Abdullapurmet Mandal from Y. Narasimha S/o. Yellaiah, R/o. H.No.120(old), New No. 4-1-21, Hayathnagar, Ranga Reddy District. M/s. Haritha Infra's, purchased from Y. Narasimha, S/o. Yellaiah, and his legal heirs, R/o. 120 (old), New-4-21, Hayath nagar R.R. District. Mrs. Y. Narasimha purchased the plot from K. Venkateswarlu, under registered Sale Deed bearing No. 22958/2006, dt: 13-12-2006. My client while travelling lost its link document bearing No.22958/2006, dt:13- 12-2006 during transit. In this regard my client lodged a complaint to police and police advised my client to issue paper publication. My client request the person who found the above said document may kindly handover to under sign. Hence this notice is issued to all public that if anybody does any transaction it is not binding on my client as this notice.

Hyderabad,
11-04-2025

Sd/- **S. KRISHNA MOHAN**
Advocate
Plot No: 45; Road No: 4; Hanuman Nagar; Opp. G.S.I. Trining Institute; Mansurabad; Hyderabad-68.
**Cell: 9704224493, 7989895566**